| అపొస్తలుల కార్యములు 2వ అధ్యాయము | | Acts 2 |
|---|---|---|
| పెంతెకొస్తను పండుగ దినము వచ్చినప్పుడు అందరు ఒక చోట కూర్చుండి యుండిరి. | 1 | And when the day of Pentecost was fully come, they were all with one accord in one place. |
| అప్పుడు వేగముగా వీచు బలమైన గాలి వంటి ఒక ధ్వని ఆకాశమునుండి అకస్మాత్తుగా వారు కూర్చుండియున్న యిల్లంతయు నిండెను. | 2 | And suddenly there came a sound from heaven as of a rushing mighty wind, and it filled all the house where they were sitting. |
| మరియు అగ్నిజ్వాలల వంటి నాలుకలు విభాగింపబడినట్లుగా వారికి కనబడి వారిలో ఒక్కొక్కని మీద వ్రాలగ, | 3 | And there appeared unto them cloven tongues like as of fire, and it sat upon each of them. |
| అందరు పరిశుద్ధాత్మతో నిండినవారై, ఆ ఆత్మ వారికి వాక్ శక్తి అనుగ్రహించిన కొలది అన్యభాషలతో మాటలాడసాగిరి. | 4 | And they were all filled with the Holy Ghost, and began to speak with other **tongues**, as the Spirit gave them utterance.<br>1st Cor 12:10 |
| ఆ కాలమున ఆకాశము క్రింద ఉండు ప్రతి జనములో నుండి వచ్చిన భక్తిగల యూదులు యెరూషలేములో కాపురముండిరి. | 5 | And there were dwelling at Jerusalem Jews, devout men, out of every nation under heaven. |
| ఈ శబ్దము కలుగగా జనులు గుంపులుగా కూడి వచ్చి ప్రతి మనుష్యుడు తన తన స్వభాషతో వారు మాటలాడుట విని కలవరపడిరి. | 6 | Now when this was noised abroad, the multitude came together, and were confounded, because that every man heard them speak in his own **language.** Gen 11:1 |
| అంతట అందరు విభ్రాంతి నొంది, ఆశ్చర్యపడి ఇదిగో మాటలాడుచున్న వీరందరు గలిలయులు కారా? | 7 | And they were all amazed and marvelled, saying one to another, Behold, are not all these which speak Galilaeans? |
| మనలో ప్రతివాడు తాను పుట్టిన దేశపు భాషతో వీరు మాటలాడుట మనము వినుచున్నామే, ఇదేమి? | 8 | And how hear we every man in our own tongue, wherein we were born? |
| పార్థీయులు, మాదీయులు, ఏలామీయులు, మెసొపొతమియ, యూదయ, కప్పదొకియ, పొంతు, ఆసియ, ఫ్రుగియ, పంఫులియ, ఐగుప్తు అను దేశములందలి వారు, | 9 | Parthians, and Medes, and Elamites, and the dwellers in Mesopotamia, and in Judaea, and Cappadocia, in Pontus, and Asia, |
| కురేనియ దగ్గర లిబియ ప్రాంతములయందు కాపురమున్న వారు, రోమానుండి పరవాసులుగా వచ్చినవారు, యూదులు, యూదా మతప్రవిష్టులు,క్రేతీయులు, అరబీయులు | 10 | Phrygia, and Pamphylia, in Egypt, and in the parts of Libya about Cyrene, and strangers of Rome, Jews and proselytes, |
| మొదలైన మనమందరమును వీరు మన భాషలతో దేవుని గొప్ప కార్యములను వివరించుట వినుచున్నామని చెప్పుకొనిరి | 11 | Cretes and Arabians, we do hear them speak in our tongues the wonderful works of God. |
| అందరు విభ్రాంతినొంది ఎటు తోచక యిదేమగునో అని ఒకనితో నొకడు చెప్పుకొనిరి. | 12 | And they were all amazed, and were in doubt, saying one to another, What meaneth this? |
| కొందరైతే- వీరు క్రొత్త మద్యముతో నిండియున్నారని అపహాస్యము చేసిరి. | 13 | Others mocking said, These men are full of new wine. |
| అయితే పేతురు ఆ పదునొకరితో కూడ లేచి నిలిచి బిగ్గరగా వారితో ఇట్లనెను. యూదయ మనుష్యులారా, యెరూషలేములో కాపురమున్న సమస్త జనులారా, ఇది మీకు తెలియుగాక, చెవియొగ్గి నా మాటలు వినుడి. | 14 | But Peter, standing up with the eleven, lifted up his voice, and said unto them, Ye men of Judaea, and all ye that dwell at Jerusalem, be this known unto you, and hearken to my words: |
| మీరు ఊహించినట్లు వీరు మత్తులు కారు, ప్రొద్దు పొడిచి జామయినా కాలేదు. | 15 | For these are not drunken, as ye suppose, seeing it is but the third hour of the day. |
| యోవేలు ప్రవక్త ద్వారా చెప్పబడిన సంగతి యిదే, | 16 | But this is that which was spoken by the prophet Joel; |
| ఏమనగా- అంత్యదినములయందు నేను మనుష్యులందరి మీద నా ఆత్మను కుమ్మరించెదను, మీ కుమారులు కుమార్తెలు ప్రవచించెదరు. మీ యౌవనులకు దర్శనములు కలుగును. మీ వృద్ధులు కలలు కందురు. | 17 | And it shall come to pass in the last days, saith God, I will pour out of my Spirit upon all flesh: and your sons and your daughters shall prophesy, and your young men shall see visions, and your old men shall dream dreams:<br>Joel 2:28 |
| ఆ దినములలో నా దాసులమీదను నా దాసురాండ్రమీదను నా ఆత్మను కుమ్మరించెదను గనుక వారు ప్రవచించెదరు. | 18 | And on my servants and on my handmaidens I will pour out in those days of my Spirit; and they shall prophesy:<br>Joel 2:29 |
| పైన ఆకాశమందు మహత్కార్యములను, క్రింద భూమిమీద సూచక క్రియలను, | 19 | And I will shew wonders in heaven above, and signs in the earth beneath; blood, and fire, and vapour of smoke: |

| | | |
|---|---|---|
| రక్తమును, అగ్నిని, పొగ ఆవిరిని కలుగజేసెదను. | | Joel 2:30 |
| ప్రభువు ప్రత్యక్షమగు ఆ మహాదినము రాకముందు, సూర్యుడు చీకటిగాను, చంద్రుడు రక్తముగాను మారుదురు. | 20 | **The sun** shall be turned into darkness, and the moon into blood, before the great and notable day of the Lord come: Joel 2:31 Joel 2:10, Matt 24:29 Rev 6:12 |
| అప్పుడు ప్రభువు నామమును బట్టి ప్రార్థన చేయువారంద<br>రును రక్షణ పొందుదురు అని దేవుడు చెప్పుచున్నాడు. | 21 | And it shall come to pass, that whosoever shall call on the name of the Lord shall be saved.Joel 2:32 |
| ఇశ్రాయేలు వారలారా, ఈ మాటలు వినుడి. దేవుడు నజరేయు<br>డగు యేసు చేత అద్భుతములను, మహత్కార్యములను సూచక క్రియలను మీ మధ్యను చేయించి ఆయనను తన వలన మెప్పుపొందిన వానిగా మీకు కనపరచెను. ఇది మీరే యెరుగుదురు. | 22 | Ye men of Israel, hear these words; Jesus of Nazareth, a man approved of God among you by miracles and wonders and signs, which God did by him in the midst of you, as ye yourselves also know: |
| దేవుడు నిశ్చయించిన సంకల్పమును, ఆయన భవిష్యత్ జ్ఞానమును అనుసరించి అప్పగింపబడిన ఈయనను మీరు దుష్టుల చేత సిలువవేయించి చంపితిరి. | 23 | Him, being delivered by the determinate counsel and foreknowledge of God, ye have **taken**, and by wicked hands have crucified and slain: Matt 21:39 |
| మరణము ఆయనను బంధించి యుంచుట అసాధ్యము. గనుక దేవుడు మరణ వేదనలు తొలగించి ఆయనను లేపెను. | 24 | Whom God hath raised up, having loosed the pains of death: because it was not possible that he should be holden of it. |
| ఆయనను గూర్చి దావీదు ఇట్లనెను – నేనెల్లప్పుడు నా యెదుట ప్రభువును చూచుచుంటిని. ఆయన నా కుడి పార్శ్వమున నున్నాడు గనుక నేను కదల్చబడను. | 25 | For David speaketh concerning him, I foresaw the Lord always before my face, for he is on my right hand, that I should not be moved: Psa 16:8 |
| కావున నా హృదయము ఉల్లసించును, నా నాలుక ఆనందించెను. మరియు నాశరీరము కూడ నిరీక్షణ కలిగి నిలకడగా ఉండును. | 26 | Therefore did my heart rejoice, and my tongue was glad; moreover also my flesh shall rest in hope: Psa 16:9 |
| నీవు నా ఆత్మను పాతాళములో విడిచిపెట్టవు. నీ పరిశుద్ధుని కుళ్ళుపట్టనీయవు. | 27 | Because thou wilt not leave my soul in **hell**, neither wilt thou suffer thine Holy One to see corruption. Psa 16:10 |
| నాకు జీవమార్గములు తెలిపితివి. నీ దర్శనమనుగ్రహించి నన్ను ఉల్లాసముతో నింపెదవు. | 28 | Thou hast made known to me the ways of life; thou shalt make me full of **joy** with thy countenance. Psa 16:11Matt 25:21, Heb 12:2, 1st Pet 1:8 |
| సహోదరులారా, మూల పురుషుడగు దావీదును గూర్చి మీతో నేను ధారాళముగా మాటలాడవచ్చు.అతడు చనిపోయి సమాధి చేయబడెను అతని సమాధి నేటివరకు మన మధ్యనున్నది. | 29 | Men and brethren, let me freely speak unto you of the patriarch David, that he is both dead and buried, and his sepulchre is with us unto this day. |
| అతడు ప్రవక్తయై యుండెను గనుక అతని గర్భఫలములో నుండి అతని సింహాసనము మీద ఒకని కూర్చుండబెట్టుదును అని దేవుడు తనతో ప్రమాణ పూర్వకముగా ఒట్టుపెట్టుకొనిన సంగతి అతడెరిగి, | 30 | Therefore being a prophet, and knowing that God had sworn with an oath to him, that **of the fruit** of his loins, according to the flesh, he would raise up Christ to sit on his throne: Psalms 132:11, 2nd Samuel 7:12,13 |
| క్రీస్తు పాతాళములో విడువబడలేదనియు, ఆయన శరీరము కుళ్ళిపోలేదనియు, దావీదు ముందుగా తెలిసికొని, ఆయన పునరుత్థానమును గూర్చి చెప్పెను. | 31 | He seeing this before spake of the resurrection of Christ, that his soul was not left in **hell**, neither his flesh did see corruption. Psa 16:10 |
| ఈ యేసును దేవుడు లేపెను. దీనికి మేమందరము సాక్షులము. | 32 | This Jesus hath God raised up, whereof we all are witnesses. |
| కాగా ఆయన దేవుని కుడి పార్శ్వమునకు హెచ్చింపబడి, పరిశుద్ధాత్మను గూర్చిన వాగ్దానమును తండ్రి వలన పొంది, మీరు చూచుచు వినుచున్న దీనిని కుమ్మరించియున్నాడు. | 33 | Therefore being by the right hand of God exalted, and having received of the Father the promise of the Holy Ghost, he hath shed forth this, which ye now see and hear. |
| దావీదు పరలోకమునకు ఎక్కి పోలేదు  అయితే అతడిట్లనెను. నేను నీ శత్రువులను నీ పాదముల క్రింద పాదపీఠముగా | 34 | For David is not ascended into the heavens: but he saith himself, The Lord said unto my Lord, Sit thou on my right hand, |
| నుంచువరకు,  నీవు నా కుడి పార్శ్వమున కూర్చుండుమని ప్రభువు నా ప్రభువుతో చెప్పెను. | 35 | Until I make thy foes thy footstool.Psa 110:1, Matt 22:44, Luke 20:42, 1st Cor 15:25, Heb 1:13 |
| మీరు సిలువ వేసిన ఈ యేసునే దేవుడు ప్రభువుగాను క్రీస్తుగాను నియమించెను. ఇది ఇశ్రాయేలు వంశమంతయు రూఢిగా తెలిసికొనవలెనని చెప్పెను. | 36 | Therefore let all the house of Israel know assuredly, that God hath made the same Jesus, whom ye have crucified, both **Lord** and Christ. 1st Cor 8:6, Phil 2:11 |
| వారు ఈ మాట విని హృదయములలో నొచ్చుకొని – సహోదరులారా, మేమేమి చేతుమని పేతురును కడమ అపొస్తలులను అడుగగా, | 37 | Now when they heard this, they were pricked in their heart, and said unto Peter and to the rest of the apostles, Men and brethren, what shall we do? |

| | | |
|---|---|---|
| పేతురు - మీరు మారుమనస్సు పొంది పాప క్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి. అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరమును పొందుదురు. | **38** | Then Peter said unto them, Repent, and be baptized every one of you in the name of Jesus Christ for the remission of sins, and ye shall receive the gift of the Holy Ghost. |
| ఈ వాగ్దానము మీకును మీ పిల్లలకును దూరస్థులందరకును అనగా ప్రభువైన మన దేవుడు తన యొద్దకు పిలిచిన వారికందరికి చెందునని వారితో చెప్పెను | **39** | For the promise is unto you, and to your children, and to all that are afar off, even as many as the LORD our God shall call. |
| ఇంకను అనేక విధములైన మాటలతో సాక్ష్యమిచ్చి - మీరు మూర్ఖులగు ఈ తరము వారికి వేరై రక్షణ పొందుడని వారిని హెచ్చరించెను. | **40** | And with many other words did he testify and exhort, saying, Save yourselves from this untoward generation. |
| కాబట్టి అతని వాక్యమునంగీకరించిన వారు, బాప్తిస్మము పొందిరి. ఆ దినమందు ఇంచుమించు మూడు వేలమంది చేర్చబడిరి. వీరు అపొస్తలుల బోధయందును, | **41** | Then they that gladly received his word were baptized: and the same day there were added unto them about three thousand souls. |
| సహవాసమందును, రొట్టె విరుచుట యందును ప్రార్థన చేయుటయందును ఎడతెగక యుండిరి. | **42** | And they continued stedfastly in the apostles' doctrine and fellowship, and in breaking of bread, and in prayers. |
| అప్పుడు ప్రతివానికిని భయము కలిగెను. మరియు అనేక మహత్కార్యములును సూచక క్రియలును అపొస్తలుల ద్వారా జరిగెను. | **43** | And fear came upon every soul: and many wonders and signs were done by the apostles. |
| విశ్వసించిన వారందరు ఏకముగా కూడి, తమకు కలిగిదంతయు సమిష్టిగా ఉంచుకొనిరి. | **44** | And all that believed were together, and had all things common; |
| ఇదియును గాక వారు తమ చర స్థిరాస్థులను అమ్మి అందరికి వారివారిఅక్కరలకొలది పంచిపెట్టిరి. మరియు వారేక మనస్కులై, | **45** | And **sold** their possessions and goods, and parted them to all men, as every man had need. Matt 19:21, Acts 4:34 |
| ప్రతిదినము దేవాలయములో తప్పక కూడుకొనుచు ఇంటింటా రొట్టె విరుచుచు, దేవుని స్తుతించుచు, ప్రజలందరి వలన దయపొందినవారై, ఆనందముతోను, నిష్కపటమైనహృదయము | **46** | And they, continuing daily with one accord in the temple, and breaking bread from house to house, did eat their meat with gladness and singleness of heart, |
| తోను ఆహారము పుచ్చు కొనుచుండిరి. మరియు ప్రభువు రక్షణ పొందుచున్నవారిని అనుదినము వారితో చేర్చుచుండెను. | **47** | Praising God, and having favour with all the people. And the Lord added to the church daily such as should be saved. |